నమస్తే తెలంగాణ
నల్లగొండ
5 | నల్లగొండ, ఆదివారం 7 ఏప్రిల్ 2024 | NALGONDA

ఆటో షోలో ఏర్పాటు చేసిన వాహనాలను చూస్తున్న సందర్శకులు

ఆటోషోను వీక్షిస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, చిత్రంలో నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే ఏడీవీటీ జీఎం సురేందర్‌రావు, బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేందర్, బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్‌రెడ్డి తదితరులు

ఆటో షో అదుర్స్

నమస్తే తెలంగాణ- తెలంగాణ టు డే ఆటో షోకు విశేష స్పందన

- ప్రారంభించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- స్టాల్స్ ఏర్పాటుచేసి వాహనాలను అందుబాటులో ఉంచిన ప్రముఖ కంపెనీలు
- మెయిన్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న పవన్ మోటార్స్
- తొలిరోజు కొనుగోళ్ల జోరు.. నేటి రాత్రి 9 గంటల వరకు ఆటోషో

బైక్ టెస్ట్ రైడ్ చేస్తున్న ఫ్యామిలీ

రామగిరి, ఏప్రిల్ 6 : నల్లగొండ నడిబొడ్డున బెంజ్.. ఆడీ.. వోల్వో వంటి లగ్జరీ కార్లు రయ్యుర య్యున చక్కర్లు కొట్టాయి. ఆరేడు లక్షల రూపాయల బైకులు యువతను ఆకట్టుకున్నాయి. సామాన్యులకు అందుబాటులో ఉండే మోడల్స్ నుంచి లక్షల విలువ జేసే లగ్జరీ వెహికల్స్ వరకు నమస్తే తెలంగాణ-తెలం గాణ టుడే ఆటోషోలో కొలువుదీరాయి. 'నమస్తే తెలం గాణ-తెలంగాణ టుడే దినపత్రికల ఆధ్వర్యంలో నల్ల గొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ఆటో షో శనివారం ఉదయం అట్టహా సంగా ప్రారంభమైంది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న ఆటోషోకు పవన్ మోటార్స్ మెయిన్ స్పాన్సర్‌గా కొనసాగుతుండగా, మొత్తం 31 ప్రముఖ కంపెనీలు తమ కార్లు, ద్విచక్ర వాహనాలను అందుబాటులో ఉంచాయి. వినియోగదారులకు రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకర్లు, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు ప్రత్యేక స్టాళ్లలో అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా నమస్తే తెలం గాణ, తెలంగాణ టుడే ఏడీవీటీ జనరల్ మేనేజర్ నెమరుగొమ్ముల సురేందర్ రావు, బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేం దర్, బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్ రెడ్డి, ఏడీవీటీ మేనేజర్ కైరంకొండ శివ కుమార్, సిబ్బందితో కలిసి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆటో షోలోని స్టాళ్లను కలియదిరిగారు. ఈ సందర్భంగా ఆటో షో లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లోని కార్లు, బైక్‌లను ఆస క్తిగా పరిశీలించి, వాటి గురించి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నల్లగొండలో ఇంతటి స్థాయిలో ఆటో షో నిర్వహించడం అభినందనీయ మన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షిం చారు. నమస్తే తెలంగాణ ఏడీవీటీ జీఎం సురేందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యా ప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మెగా ఆటో షో నిర్వహి స్తున్నట్లు తెలిపారు. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ఒకే వేదికపైకి వివిధ కంపెనీల కార్లు, టూ వీలర్స్‌ను అందుబాటులోకి తేవడంతో సమయం కలిసి వస్తున్నదని, వాహనాలు కూడా మంచి డిస్కాం ట్‌లో లభిస్తున్నాయని తెలిపారు. అంతకుముందు నమస్తే తెలంగాణ బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేందర్ ప్రారంభోపన్యాసం చేస్తూ గతంలో వచ్చిన స్పందన తోనే రెండోసారి ఆటోషో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతేడాది 24 కంపెనీలు వస్తే ఈసారి బెంజ్, వోల్వో వంటి కంపెనీలు సహా 31 కంపెనీలు భాగస్వామ్యం అయినట్లు తెలిపారు.

ఆటోషోకు నల్లగొండ పట్టణ ప్రజలతోపాటు చుట్టు పక్కల వాళ్లు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆసక్తిగా వాహనాలను కొనుగోలు చేశారు. ఎన్‌జీ కాలేజ్ బీకామ్, బీబీఏ విద్యార్థులతోపాటు డీవీఎం కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు కూడా సంద ర్శించి ఫీల్డ్ విజిట్‌గా ఉపయోగించుకున్నారు. కార్యక్ర మంలో నమస్తే తెలంగాణ కార్పొరేట్ యాడ్స్ మేనేజర్ చరణ్, నల్లగొండ ఎడిషన్ ఇన్‌చార్జి మడూరి నరేందర్, ప్రొడక్షన్ ఇన్‌చార్జి ప్రవీణ్, కనగల్ జడ్పీటీసీ వెంకటేశం గౌడ్, బీఆర్ఎస్ నేత యామ దయాకర్, నమస్తే తెలం గాణ సిబ్బంది పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8గంటలకు ఆటోషో కొనసాగనున్నది.

సందర్శకులకు లక్కీ చాన్స్..

- ఆటో షో మెయిన్ స్పాన్సర్ పవన్ మోటార్స్ వారు స్టాల్స్ విజిట్ చేసిన సందర్శకుల్లో ప్రతి రోజూ ఇద్దరికి లక్కీ డ్రా ద్వారా గిఫ్ట్‌లు అందిస్తున్నారు.
- ఆటో మోటివ్ కియా మోటార్స్ స్క్రాచ్ కార్డు ఇస్తున్నది. ఇలా ఒక్క రూపాయి నుంచి ఐఫోన్ వరకు గిఫ్ట్ పొందే అవకాశం కల్పించింది.
- జావా బైక్స్ స్టాల్స్ సందర్శించిన వారికి గిఫ్ట్ కూపన్ ఇస్తున్నారు. లక్కీడ్రా విజేతల్లో ఇద్దరికి హెల్మెట్ బహుమతిగా ఇస్తున్నారు.
- పవన్ మోటార్స్ విటారా బ్రీజా కారు టెస్ట్ డ్రైవ్ చేసిన వారిలో ఒకరికి లక్కీ డ్రా ద్వారా గిఫ్ట్ ఇస్తున్నారు.